TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను, తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 80 | గురువారం 07-11-2024 | పేజీలు : 5 | వెల :4/-

## విప్లవాత్మక ప్రోగ్రామ్ .. కుల గణన సర్వే



హైదరాబాద్ : కుల గణన కార్యక్రమం విప్లవాత్మక కార్యక్రమమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సమాజంలో అనేక అంశాలపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన సామాజిక న్యాయం కోసం ప్రయత్నంలో భాగంగా ఈ సర్వే జరుగుతుందన్నారు.డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక, రాజకీయ, కుల, మత, విద్యా, వ్యవసాయం ఇలా అనేక అంశాలపై సమాచార సేకరణను భవిష్యత్తులో ఉపయోగపడేలా సమాచారం నిక్షిప్తంగా ఉంటుందన్నారు. తెలంగాణప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం దేశానికి మార్గదర్శిగా ఉంటుందన్నారు.రాహుల్ సూచన మేరకు నిర్వహిస్తున్న ఈ సర్వే.. భవిష్యత్తులో అనేక ప్రణాళికలకు దోహదపడుతుందని భట్టి అన్నారు. సర్వేకు సహకరించాలని ప్రగతిశీల నాయకులకు ఆయన విజ్ఞప్తి చేశారు. సమస్యలు లేకుండా 150 ఇళ్లు మాత్రమే ప్రతి 10 మంది ఎన్యుమారెటర్లకు అప్పగించామన్నారు. అలాగే ఒక పర్యవేక్షణ అధికారికి బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు.హైడ్రా విషయమై బ్యాంకర్లకు తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధైర్యం చెప్పారు. బ్యాంకర్లు హైడ్రా కూల్చివేతల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రజాభవన్‌లో ఆయన బ్యాంకర్లతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ వంటి ప్రభుత్వ విభాగాలు అన్ని అంశాలను పరిశీలించాకే నిర్మాణాలకు అనుమతి ఇస్తాయని స్పష్టం చేశారు. స్వయం సహాయక సంఘాలకు ఇచ్చిన రుణాల రికవరీ రేటు 98 శాతానికి పైగా ఉందని బ్యాంకర్లకు తెలిపారు. కాబట్టి వారికి పెద్ద మొత్తంలో రుణాలు ఇవ్వాలని సూచించారు. బ్యాంకర్లు సామాజిక బాధ్యతతో ఉండాలని హితవు పలికారు.



# 'పీఎం-విద్యాలక్ష్మి'కి కేంద్ర కేబినెట్ ఆమోదం

**ప్రతిభావంతులైన విద్యార్థులకు కేంద్రం శుభవార్త చెప్పింది. పిఎం విద్యాలక్ష్మి పథకానికి కేంద్ర మంత్రివర్గం బుధవారం ఆమోద ముద్ర వేసింది. నాణ్యమైన ఉన్నత విద్య అభ్యసించడంలో ఆర్థిక వనరుల కొరత విద్యార్థులను అడ్డుకోకుండా చూసేందుకు వారికి ఆర్థిక సహాయం అందజేయడం పథకం లక్షమని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ పథకం కింద నాణ్యమైన ఉన్నత విద్యా సంస్థల (క్యుహెచ్ఇఐలు)లో ప్రవేశం పొందే ఎవరైనా కోర్సుకు సంబంధించిన ట్యూషన్ ఫీజు, ఇతర ఖర్చుల పూర్తి మొత్తానికి బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి హామీ రహిత, గ్యారంటర్ రహిత రుణాలు పొందేందుకు అర్హులు అవుతారు. 'నాణ్యమైన ఉన్నత విద్య అభ్యసనకు దేశంలోని ఏ యువతనూ ఆర్థిక ఇబ్బందులు నిరోధించకుండా చూసేందుకు ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసే పిఎం విద్యాలక్ష్మి పథకాన్ని మంత్రివర్గం ఆమోదించింది**

న్యూఢిల్లీ: విద్యార్థులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. పీఎం-విద్యాలక్ష్మి పథకానికి కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన నేడు జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పీఎం-విద్యాలక్ష్మి పథకం ద్వారా దేశవ్యాప్తంగా 860 విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో రూ.7.50 లక్షల వరకు రుణం లభించనుంది. రుణంలో 75 శాతం వరకు బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వనుంది.క్యాబినెట్ నిర్ణయాలను కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడిస్తూ.. ఎఫ్‌సీఐలో మూలధన అవసరాలకు రూ.10,700 కోట్లను కేటాయించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. ఇక పీఎం విద్యాలక్ష్మి పథకం ద్వారా ఏటా 22లక్షల మందికి పైగా ప్రతిభావంతులైన విద్యార్థులకు లబ్ది చేకూరనుంది. ఇది సరళమైన, పారదర్శకమైన స్టూడెంట్ ఫ్రెండ్లీ ప్రక్రియ అని మంత్రి తెలిపారు. రూ.8లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నవారికి ఈ పథకం వర్తింపజేయనున్నారు.

రూ.10లక్షల వరకు రుణాలపై రూ.3శాతం వడ్డీరాయతీ కల్పించనున్నారు.' అని వైష్ణవ్ ఢిల్లీలో విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు. ఈ పథకం ద్వారా దేశవ్యాప్తంగా 860 విద్యా సంస్థల్లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు కేంద్రం హామీతో రూ. 7.50 లక్షల వరకు రుణం లభించనున్నది. రుణంలో 75 శాతం వరకు బ్యాంకులకు కేంద్ర గ్యారంటీ ఇవ్వనున్నది. ఎఫ్‌సిఐలో మూల ధనం అవసరాలకు రూ. 10700 కోట్లు కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు మంత్రి చెప్పారు. పిఎం విద్యాలక్ష్మి పథకం ద్వారా ఏటా 22 లక్షల మందికి పైగా ప్రతిభావంతులైన విద్యార్థులకు లబ్ధి చేకూరనున్నది. ఇది సరళమైన, పారదర్శకమైన విద్యార్థి హిత ప్రక్రియ అని మంత్రి తెలిపారు. రూ. 8 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న వారికి ఈ పథకం వర్తింపచేయనున్నారు. రూ. 10 లక్షల లోపు వరకు రుణాలపై 3 శాతం వడ్డీ రాయితీ కల్పించనున్నారు. ఏదైనా ప్రభుత్వ స్కాలర్‌షిప్ లబ్ధిదారులు ఈ పథకానికి అనర్హులు. విద్యార్థులు పిఎంవిద్యాలక్ష్మి వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.



## రాహుల్ గాంధీ పొలిటీషియనే కాదు: సీతక్క

హైదరాబాద్: రాహుల్ గాంధీ పొలిటీషియనే కాదు, ఆయన ఒక వారియర్, గొప్ప రిఫార్మర్ అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి అనసూయ సీతక్క కొనియాడారు. రాహుల్ గాంధీ సామాజిక విప్లవ కారుడు, గొప్ప ఉద్యమ కారుడుగా ఆమె అభివర్ణించారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఉన్న మంత్రి సీతక్క బుధవారం వీడియో సందేశం ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. కులగణనలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. నేటి నుంచి ప్రారంభమైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఊరూరా ఉత్సవంగా, ఉద్యమంగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని చెప్పారు. దేశ వ్యాప్తంగా కుల గణన జరిగితే అట్టడుగు వర్గాలకు, అభివృద్ధికి దూరంగా ఉన్న కులాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణన జరగాలని ఎంతో కాలంగా పోరాటం చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ ప్రజల పక్షాన నిలిచి ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణలో కులగణన మొదలు పెట్టారని తెలిపారు. దేశంలో కుల గణనకు తొలి అడుగు తెలంగాణలోనే పడిందన్న సీతక్క ఎక్స్ రే లాగా కుల గణన జరిగితే ప్రజల స్థితిగతులు తెలుస్తాయని అన్నారు. తెలంగాణలో కులగణన ప్రక్రియను ప్రారంభించిన సిఎం, సహచర మంత్రులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. కుల గణనలో ప్రతి ఒక్కరు పాల్గొని తమ సమగ్ర వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల వివరాలు తెలిసినప్పుడే అన్ని రంగాల్లో అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

# పదోన్నతులు కావాలి.. పనులు మాత్రం చేయరు



హైదరాబాద్: వర్షాలకు రోడ్లు దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్ అండ్ బి అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వరంగల్ జిల్లాలోని మామునూర్ ఎయిర్‌పోర్ట్‌తో పాటు ఆర్ అండ్ బి రోడ్లకు సంబంధించి సచివాలయంలోని తన చాంబర్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు ప్రతి సమీక్షలో అధికారులు రోడ్లు బాగున్నాయని చెబుతారు, ప్రజలు రోడ్లు బాగాలేవంటున్నారని, ప్రతి అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించి రోడ్లకు సంబంధించిన నివేదిక సిద్ధం చేయాలని మంత్రి సూచించారు.రోడ్లకు ప్యాచ్‌వర్క్ చేయడానికి ఇంత ఆలస్యం ఎందుకని ఆయన ప్రశ్నించారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎస్టీమేషన్లు, టెండర్లని కాలం వెల్లదీస్తారా అంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. డిపార్ట్‌మెంట్‌లో సర్వీస్ రూల్స్ కావాలంటే తీసుకొచ్చామని, ట్రాన్స్‌ఫర్లు చేసుకుంటామంటే అనుమతించానని

మిగతా 2లో

## ట్రంప్ ఘన విజయం

- ఇప్పటికే 277 ఎలక్టోరల్ ఓట్లతో విజయ దుందుభి
- మరో 35 ఎలక్టోరల్ సాధించే దిశగా అడుగులు
- 226 ఓట్లకే పరిమితమైన హ్యారీస్
- 26 రాష్ట్రాలలో ట్రంప్ కే పట్టం



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ మరోసారి అగ్రరాజ్య పీఠాన్ని అధిరోహించబోతున్నారు. ఇప్పటి వరకు విడుదలైన ఫలితాల్లో ట్రంప్ 277 ఎలక్టోరల్ ఓట్లతో విజయ దుందుభి మోగించారు. అధ్యక్ష పీఠం దక్కించుకోవాలంటే 270 ఎలక్టోరల్ ఓట్లు అవసరం.. ఆ మార్క్ ను దాటేసిన ట్రంప్ 300 మార్క్ దిశగా సాగుతున్నారు. కమలా హారిస్ కు 226 ఎలక్టోరల్ ఓట్లు పోల్ అయ్యాయి. ఎన్నికల ఫలితాలు మొదలైనప్పటి నుంచి కూడా ట్రంప్ ముందంజలోనే ఉన్నారు.ఈ ఎన్నికల్లో ఎంతో ముఖ్యమైన స్వింగ్ స్టేట్స్ ఫలితాల్లో కాస్త అటు ఇటు అయినప్పటికీ కూడా ట్రంప్ నే విజయం వరించింది. ముందు నుంచి కూడా ఎన్నికల్లో గెలుపు మీద ట్రంప్ ధీమా వ్యక్తం చేశారు. అనుకున్నట్లుగానే ఆయనే గెలిచారు. మొత్తం 50రాష్ట్రాల్లో ఎన్నికలు జరగగా ఆ వెంటనే కౌంటింగ్ ప్రారంభించారు.. ఇప్పటికే 44 రాష్ట్రాల ఫలితాలు విడుదలయ్యాయి.. మరో ఆరు రాష్ట్రాల ఫలితాలు వెల్లడి కావాల్సి ఉంది.. వాటిలో ఆయిదు రాష్ట్రాల్లో ట్రంప్ అధీక్యంలో ఉండగా, ఒక్క రాష్ట్రంలో

మిగతా 2లో

## రాహుల్‌గాంధీ కులంతో బిజెపికి ఏం పని?: మంత్రి సురేఖ



2

## భారీ కుంభకోణానికి రేవంత్ సర్కారు ప్లాన్ - కేటీఆర్

-ఆ కుంభకోణాలన్నీ ప్రజలకు తెలియజేస్తాం

-ఐఏఎస్ అధికారులు రిస్క్ చేయొద్దు

-కేసీఆర్ ఎంతో గొప్పగా పనిచేశారు



# పదోన్నతులు కావాలి.. పనులు మాత్రం చేయరు

, అధికారులు ఏదీ అడిగితే అది చేస్తున్నా, వారి పనితీరు మెరుగుపడడం లేదని మం త్రి కోమటిరెడ్డి మండిపడ్డారు. అధికారుల పనితీరుపై ఇకపై ప్రతివారం సమీక్ష చేయాలని రోడ్లు, భవనాల శాఖ చీఫ్ సెక్రటరీ వికాస్‌రాజ్, స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందనలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించారు.
మన పక్కరాష్ట్రాల్లో రోడ్ల మరమ్మతులకు జెట్ ప్యాచ్‌వర్క్ మెషీన్లు, వెలాసిటీ ప్యాచింగ్ వంటి అధునాతన పద్ధతులతో పాట్ హోల్స్ పడిన వెంటనే పూడుస్తుంటే తెలంగాణలో మాత్రం పురాతన పద్ధతుల్లో పాట్‌హోల్స్ మరమ్మతులు చేస్తున్నామని ఇది మన ఆర్ అండ్ బి అధికారులకు ఉన్న నైపుణ్యమని మంత్రి సున్నితంగా చురకలు అంటించారు. రూ. 500 కోట్లు ఖర్చు చేస్తే దాదాపు 4-5 వేల కోట్ల విలువ చేసే రోడ్లకు మరమ్మతులు చేయవచ్చని,ఎక్కడా పనులు జరగడం లేదని సీఈ మోహన్‌నాయక్‌ను మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణంలో జాప్యం సహించేది లేదని మంత్రి కోమటిరెడ్డి హెచ్చరించారు.
టిమ్స్ ఆస్పత్రి నిర్మాణంలో జాప్యం ఎందుకు జరుగుతుందని, ప్రతి సమీక్షలో అది చేస్తున్నాం, ఇది చేస్తున్నాం అంటున్నారు, ప్రారంభించే టైం పెంచడం తప్పా, ఇప్పటిదాక ఏం పురోగతి కనిపించడం లేదని బిల్డింగ్స్ సెక్షన్ సీఈ రాజేశ్వర్ రెడ్డిపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. సచివాల యంలోని తన చాంబర్‌లో తన కుర్చీ కింద టైల్స్‌ను బిగించడంలో అధికారులు చూపిన నిర్లక్ష్యాన్ని మంత్రి స్వయంగా చూపించారు.
రాష్ట్ర సచివాలయ నిర్మాణానికి వెయ్యికోట్లకు పైగా ఖర్చుపెట్టామని చెప్పిన మన ఇంజనీర్ల పనితీరు ఇంత నిర్లక్ష్యంగా ఉందని, టైల్స్ మధ్య గ్యాప్స్ ఇలా ఉంటుందా అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. మూడేళ్లలో మామునూర్ ఎయిర్ పోర్టు నిర్మాణం కావాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. తాత్కాలిక ఏర్పాట్ల కంటే భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు మంత్రి సూచించారు.

# భారీ కుంభకోణానికి రేవంత్ సర్కారు ప్లాన్ - కేటీఆర్

హైదరాబాద్ :భారీ కుంభకోణానికి సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ తెరతీసిందని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ .. కాళేశ్వరం నీళ్లను గండిపేటలో కలిపి మూసీలోకి పంపిస్తారంట, దీనికోసం 5,500 కోట్లు ఖర్చు చేస్తారట.. ఇది మరో కుంభకోణమని ఆరోపించారు. కొండ పోచమ్మ సాగర్ నుంచి గోదావరి నీళ్లను హైదరాబాద్ తెచ్చేందుకు 11 వందల కోట్లతో అన్ని సిద్ధం చేశామని అన్నారు. కానీ, పెద్ద ఎత్తున కుంభకోణం చేసేందుకే దీన్ని 5,500 కోట్లకు పెంచారని అన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను కూడా ఈస్ట్ ఇండియా కంపెనీ అన్న మేఘా సంస్థకే ఇవ్వటానికి అన్ని ఒప్పందాలు కుదుర్చుకున్నారని చెప్పారు.
ఐఏఎస్ అధికారులు రిస్కు తీసుకోవద్దని కేటీఆర్ సలహా ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు సంతకం పెడితే తాము అధికారంలోకి వచ్చాక విచారణ ఎదుర్కోవలసి ఉంటుందని, ఉద్యోగాలు ఊడటం ఖాయమని హెచ్చరించారు. ఎక్కడ బిడ్ లు చేస్తున్నారో ఆ సంస్థ పేరు కూడా తమకు తెలుసని చెప్పారు..ఆరు గ్యారంటీలకు, హామీలు అమలు చేసేందుకు, ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు కూడా పైసలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని, కానీ మూసీ ప్రాజెక్ట్ కోసం మాత్రం ఆగమేఘాల మీద పనులు చేసే కుట్ర చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. దాన్ని కూడా మేఘాకు ఇవ్వడానికి సిద్ధం చేసుకున్నారని మండిపడ్డారు. ఇప్పటికే మన వద్ద నుంచి మహారాష్ట్ర కు మూటలు పోయాయని, ఢిల్లీకి కూడా ఈ కంపెనీ ద్వారా మూటలు పంపిస్తారని ఆరోపించారు. రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈస్ట్ ఇండియా కంపెనీ అని పేరుపెట్టిన మీరు ఆ సంస్థ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం కుంభకోణాలను ప్రజలకు ముందే వివరిస్తున్నానని తెలిపారు. ఎందుకు మీరు ఈ దోపిడీలు చేస్తున్నారో మాకు తెలుసని అన్నారు. రేవంత్ రెడ్డి చెప్పినట్లు చేస్తే అధికారుల ఉద్యోగాలు కూడా పోతాయని హెచ్చరించారు. %సాగు నీటి రంగంలో కేసీఆర్ ఎంతో గొప్పగా పనిచేశారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశంలో ఎవరూ చేయని విధంగా కాళేశ్వరం కట్టారని తెలిపారు. వాయు వేగంతో తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టులు కేసీఆర్ నిర్మించారని గుర్తు చేశారు. కానీ అప్పట్లో మేఘా ఇంజనీరింగ్ సంస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా కమీషన్ల కోసమే అంటూ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి మాట్లాడారని తెలిపారు. కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కూడా మేఘా కృష్ణారెడ్డిని పొలిటికల్ మాఫియా అంటూ కామెంట్ చేశారని చెప్పారు. ఏ కంపెనీని ఆంధ్రా కంపెనీ అన్నారో.. ఏ కంపెనీని ఈస్ట్ ఇండియా అన్నారో, ఏ కంపెనీ అరాచక కంపెనీ అన్నారో ఆ కంపెనీపై ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు నీళ్లు తీసుకురావటానికి సుంకిశాల ప్రాజెక్ట్ చేపట్టామని కేటీఆర్ తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం, మున్సిపల్ మంత్రి కూడా అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్ట్ ను పట్టించుకోవడం లేదని అన్నారు. సుంకిశాలలో మేఘా కంపెనీ క్రిమినల్ నెగ్లిజన్స్ కారణంగా రిటైనింగ్ వాల్ కూలిపోయిందని తెలిపారు. ఈ విషయాన్ని అసలు బయటకు తెలియకుండా ముఖ్యమంత్రి సహా ప్రభుత్వం దాచి పెట్టిందని మండిపడ్డారు. ఎందుకు దాచి పెట్టారో చెప్పాలంటూ గతంలోనే డిమాండ్ చేశానని ఆయన గుర్తు చేశారు. మంత్రి పొంగులేటికి సంబంధించిన కంపెనీకి మూసీ కాంట్రాక్ట్ పనులు ఇస్తారా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే నిబంధన ఉందన్న విషయాన్ని అసలు తెలుసా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డికి సహాయ మంత్రి అయిన బండి సంజయ్ ఎందుకు దీని మీద మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మోదీ ఇతర రాష్ట్రాల్లో తెలంగాణ గురించి మాట్లాడతాడు. కానీ ఇక్కడ ఎలాంటి చర్యలు ఉండవని విమర్శించారు. బావమరిదికి అమృత్ టెండర్లు.. మేఘా, రాఘవ సంస్థలకు ప్రాజెక్టులను రేవంత్ రెడ్డి పంచుతున్నారని కేటీఆర్ విమర్శించారు. బీఆర్‌ఎస్ మీదికి మాత్రమే ఈడీ, విజిలెన్స్ అంటూ వస్తారా? అని నిలదీశారు. పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులకు సంబంధించి వాళ్లు మాట్లాడారు.. వీళ్లు మాట్లాడారు ఎందుకు అని ప్రశ్నించారు. మేఘా సంస్థ చేసిన పనికి దేశమంతా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అన్నారు .

# అమెరికా చరిత్రలోనే తొలిసారి



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఒక ట్రాన్స్‌జెండర్ సారా మెక్‌బ్రైడ్ చరిత్ర సృష్టించారు. సెనేట్‌కు జరిగిన ఎన్నికల్లో విజయం మెక్‌బ్రైడ్ విజయం సాధించారు. తొలిసారి అధికారికంగా సెనేట్‌లోకి అడుగు పెట్టనున్న ట్రాన్స్‌జెండర్‌గా మెక్‌బ్రైడ్ రికార్డులకు ఎక్కారు. డెమోక్రాటిక్ పార్టీ తరఫున డెలావర్ నుంచి సెనేట్‌కు పోటీ చేసిన సారా మెక్‌బ్రైడ్ ఈ ఘనత సాధించారు. వోటర్లు ఆమెకు పట్టం కట్టారు. మంగళవారం పోలింగ్ ముగిసిన తరువాత వోట్ల లెక్కింపులో మెక్‌బ్రైడ్ ఆధిక్యం కనబరిచారు. మూడింట రెండు వంతుల మంది వోటర్లు ఆమెకే వోటు వేశారు. ప్రత్యర్థి, రిపబ్లికన్ అభ్యర్థి జాన్ వాలెన్ 3పై ఆమె సునాయాసంగా గెలుపొందారు. సెనేటర్‌గా గెలిచిన తరువాత సారా మెక్‌బ్రైడ్ సోషల్ మీడియాలో స్పందించారు.'పునరుత్పత్తి విషయంలో స్వేచ్ఛను పరిరక్షించేందుకు అమెరికా కట్టుబడి ఉంటుందనే విషయాన్ని డెలావర్ వోలర్లు గట్టిగా చాటి చెప్పారు. అమెరికన్లుగా మన అందరికీ కావలసిన ప్రజాస్వామ్యం ఇదే' అని ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. కాగా, ఎన్నికల ప్రచారం సందర్భంగా తాను గెలిస్తే చైల్డ్ కేర్‌కు సంబంధించిన ఖర్చులు అందరికీ అందుబాటులో ఉండేందుకు చర్యలు తీసుకుంటానని, ఉద్యోగస్థులకు పెయిడ్ ఫ్యామిలీ, మెడికల్ లీవ్ సౌకర్యం కల్పిస్తానని, హౌసింగ్, హెల్త్ కేర్ విషయాల్లో మెరుగైన వసతులు కల్పిస్తానని మెక్‌బ్రైడ్ హామీ ఇచ్చారు. ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణకు పాటుపడతానని, సభలో వారి తరఫున గళం వినిపిస్తానని సారా మెక్‌బ్రైడ్ తెలిపారు.

# అంతరిక్ష కేంద్రంలో సునీతా విలియమ్స్‌కు అనారోగ్యం



స్టార్‌లైనర్‌లో తలెత్తిన సమస్యల వల్ల అంతరిక్ష కేంద్రంలో ఉన్న ఇద్దరు నాసా వ్యోమగాముల్లో సునీతా విలియమ్స్‌అనారోగ్యానికి గురైనట్టు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. దీనికి సంబంధించిన ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతోంది. అందులో సునీతా విలియమ్స్ బరువు తగ్గినట్టుగా , బుగ్గలు లోపలికి వెళ్లినట్టుగా కనిపిస్తున్నారు. ఆమెపోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారని, అందువల్లే బలహీనంగా కనిపిస్తున్నారని అమెరికాకు చెందిన శ్వాసకోశ సంబంధిత వ్యాధుల నిపుణుడు డాక్టర్ వినయ్ గుప్తా ఆందోళన వ్యక్తం చేశారు. అంతరిక్షంలో ఉన్నవారికి స్పేస్ ఎనీమియా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు నిపుణులు పేర్కొంటున్నారు. స్పేస్‌లో ఉన్నప్పుడు వ్యోమగాముల్లో ఎర్రకణాలు క్షీణించే స్థితినే స్పేస్ ఎనీమియా అంటారు.' మైక్రో గ్రావిటీ'కి ఎక్కువ కాలం గురైనప్పుడు ఎర్రరక్త కణాల ఉత్పత్తితో పోలిస్తే అవి క్షీణించే రేటు వేగంగా ఉంటుంది. ఒక వ్యోమగామి అంతరిక్షం లోకి ప్రవేశించిన వెంటనే శరీరం స్పేస్ ఎనీమియాకు గురవడం మొదలవుతుందని నాసా నివేదిక చెబుతోంది. ఎర్రరక్త కణాలను నాశనం చేయడం ద్వారా మైక్రోగ్రావిటీ పరిస్థితుల్లో శరీరం ఆక్సిజన్ అవసరాలను తగ్గించుకుంటుంది. శరీరంలో సమతుల్యతను కాపాడే క్రమంలో వాటి సంఖ్య తగ్గిపోతూ ఉంటుంది. దాంతో అలసట, నిస్సత్తువ, శారీరక, మానసిక పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపించొచ్చు. అలాగే గుండె పనితీరు దెబ్బతినే అవకాశమూ ఉంది. 8 రోజుల మిషన్‌లో భాగంగా వ్యోమగాములు సునీత , విల్‌మోర్ జూన్ 6న బోయింగ్ స్టార్‌లైనర్ క్యాప్సుల్‌లో అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన సంగతి తెలిసిందే. వాస్తవానికి జూన్ 14న వీరిద్దరూ భూమికి తిరుగుపయనం కావాల్సి ఉండగా, వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. దీంతో వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు వీరు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లోనే ఉండనున్నట్టు తెలుస్తోంది.

# మద్దెల చెరువు సూరి హత్య కేసులో ప్రధాన నిందితుడు భాను కిరణ్ విడుదల



హైదరాబాద్‌లో సంచలనం రేపిన మద్దెల చెరువు సూరి హత్య కేసులో శిక్షను అనుభవిస్తున్న ప్రధాన నిందితుడు భాను కిరణ్ విడుదలయ్యారు. చంచల్‌గూడ జైలులోనే ఆయన సుమారు 12 ఏళ్ల పాటు ఉన్నాడు. సిఐడి ఆర్మ్ యాక్ట్ కేసులో భాను కిరణ్‌కు నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దీంతో ఆయన బుధవారం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యాడు. జనవరి 4, 2011న మద్దెల చెరువు సూరి, భాను కిరణ్ చేతిలో హత్యకు గురయ్యాడు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా రాప్తాడు మాజీ ఎంఎల్ఏ పరిటాల రవి హత్య కేసులో మద్దెల చెరువు సూరి ప్రధాన నిందితుడు. హైదరాబాద్‌లోని సనత్‌నగర్‌లో భానుకిరణ్ మద్దెల చెరువు సూరిని తుపాకీతో కాల్చి చంపేశాడు. అప్పట్లో ఈ మర్డర్ కేసు పెద్ద సంచలనం సృష్టించింది. అనంతపురం ఫ్యాక్షన్ రాజకీయాలలో పరిటాల రవి, మద్దెల చెరువు సూరి, మొద్దు శీను, భాను కిరణ్‌ల పేర్లు ఓ రక్త చరిత్రను తలపిస్తాయనడంలో అతిశయోక్తి లేదు. సూరీ హత్యకేసులో భాను కిరణ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. న్యాయస్థానం విచారణ చేపట్టి భాను కిరణ్‌కు శిక్షను విధించింది. తాను దాదాపుగా 12ఏళ్ల నుంచి శిక్షను అనుభవిస్తున్నానని భాన్ కిరణ్ బెయిల్ మంజూరు చేయాల్సిందిగా సుప్రీం కోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన ధర్మాసనం స్థానిక కోర్టులోనే ఈ కేసును పరిష్కరించుకోవాలని తెలి పింది. ఈ మేరకు నాంపల్లి కోర్టులో పిటిషన్ వేయగా న్యాయమూర్తి బెయిల్ మంజూరు చేశారు.

# ట్రంప్ ఘన విజయం

మాత్రం కమలా హ్యారీస్ ముందజంలో ఉన్నారు. మొత్తంగా ట్రంప్ ఇప్పటి వరకు 26 రాష్ట్రాల్లో విజయం సాధించగా, కమలా హ్యారీస్ 18 రాష్ట్రాలకే పరిమితమయ్యారు. %277 ఎలక్టోరల్ ఓట్లతో మేజిక్ ఫిగర్ క్రాస్ చేసిన ట్రంప్, 67,204,711 పాపులర్ ఓట్లు సాధించారు. అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. గతంలో అమెరికా అధ్యక్షుడిగా పనిచేసిన ట్రంప్ రెండోసారి అధ్యక్ష పీఠం ఎక్కబోతున్నారు. మేజిక్ ఫిగర్‌కు 44 ఎలక్టోరల్ ఓట్ల దూరంలో హ్యారిస్ ఆగిపోయారు. చివర్లో గట్టి పోటీ ఇచ్చినా స్వింగ్ స్టేట్స్ లో ట్రంప్ ఆధిపత్యం కొనసాగడంతో కమలా ఓటమి పాలవ్వక తప్పలేదు. %మొదటి నుంచి చివరి వరకూ ట్రంప్ దూకుడు కొనసాగింది. ఒక సమయంలో స్లో అయిన ట్రంప్ 230 ఓట్ల దగ్గర చాలాసేపు నిలిచిపోయారు. ఆ సమయంలో కమలా హ్యారిస్ వేగంగా అందుకుని గట్టి పోటీ ఇచ్చారు. 226 ఓట్ల దగ్గర కమలా ఆగిపోయారు. కమల హ్యారిస్‌కు 62,303,005 పాపులర్ ఓట్లు రాగా చివర్లో ట్రంప్ మెరుపు వేగంతో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

# రాహుల్‌గాంధీ కులంతో బిజెపికి ఏం పని?: మంత్రి సురేఖ

హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ బీజేపీపై తీవ్రంగా మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ కులగణన చేపడుతున్న నేపథ్యంలో బీజేపీఎల్పీ ఏలేటీ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ కులం ఏంటో చెప్పాలని అన్నారు. దీనికి మంత్రి కొండా సురేఖ కౌంటర్ ఇచ్చారు. రాహుల్‌గాంధీ కులంతో బీజేపీకి ఏం పని? అని ప్రశ్నించారు. రాహుల్ కులం తెలియాలంటే దేశంలో కులగణన చేయండని సెటైర్ వేశారు. కులపత్రంతో రాహుల్‌గాంధీ ఇంటికి బీజేపీ వెళ్తే చెబుతారని అన్నారు. గాంధీభవన్‌లో మంత్రులతో ప్రజల ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల విజ్ఞప్తులను మంత్రి కొండా సురేఖ పరిశీలించి పరిష్కరించేందుకు ప్రయత్నించారు. సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఫోన్ చెప్పారు. రాష్ట్రంలో కులవివక్షను పోగొట్టడానికే కులగణన చేపట్టినట్లు మంత్రి తెలిపారు. కులగణనతో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.

# మహారాష్ట్ర ఎన్నికలు.. ఎన్సీపీ మ్యానిఫెస్టో విడుదల



%మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అజిత్‌పవార్ సారథ్యం లోని ఎన్సీపీ మ్యానిఫెస్టో విడుదల చేసింది. బారామతిలో నిర్వహించిన ప్రచారంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే కొత్త మహారాష్ట్ర విజన్‌ను అందజేస్తామని అజిత్ పవార్ చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, వ్యవసాయ సదుపాయాలు అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు సునీల్ తట్కరే ముంబైలో వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రఫుల్ పటేల్ గోండియాలో మ్యానిఫెస్టోను విడివిడిగా ఆవిష్కరించారు. 1. గ్రామీణ ప్రాంతాల్లో 2.5 మిలియన్ల ఉద్యోగాల కల్పన 2. లడ్కీ బహిన్ పథకం నెలవారీ సాయం రూ. 1500, నుంచి 2100 కు పెంపు, 3. వరి రైతులకు హెక్టారుకు రూ. 25 వేల బోనస్, 4.వృద్ధాప్య పింఛను రూ1500 నుంచి రూ. 2100 కు పెంపు, 5.షెట్కారీ సన్మాన్ నిధి పథకం ద్వారా రైతులకు ఏడాదికి రూ. 15,000 , 6. గ్రామీణ ప్రాంతాల్లో 45,000 “ పనంద్ ” రోడ్ల నిర్మాణం 7. అంగన్వాడీలు, ఆశా వర్కర్లకు రూ. 15,000 నెలవారీ జీతం, 8. సౌర , పునరుత్పాదక ఇంధనానికి ప్రాధాన్యత, విద్యుత్తు బిల్లుల్లో 30 శాతం తగ్గింపు తదితర మైనవి. 288 శాసన సభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు.

# ఎల్ఎంవీ లైసెన్స్‌తో కమర్షియల్ వాహనాలు నడపొచ్చు: సుప్రీం కోర్టు




లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ వివాదంపై సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఎల్ఎంవీ లైసెన్స్ ఉన్నవారు రవాణా వాహనాన్ని కూడా నడపొచ్చని, దానికి మరో లైసెన్స్ తీసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. వ్యాపారం చేసుకునే వ్యక్తులు ఆటోలు, క్యాబ్‌లు నడిపేవారు ఎల్ఎంవీ లైసెన్సుతో 7500 కిలోల కంటే తక్కువ బరువున్న కమర్షియల్ వాహనాలను నడపొచ్చని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వం లోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం వెల్లడించింది. 2017 ముకుంద్ దేవాంగన్ వర్సెస్ ఓరియెంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కేసులో త్రిసభ్య ధర్మాసనం 7500 కిలోల గరిష్ఠ బరువుకు మించని రవాణా వాహనాన్ని తేలికపాటి వాహనం (ఎల్ఎంవీ) పరిధి నుంచి మినహాయించవద్దని తీర్పునిచ్చింది. అయితే దానికి అనుమతిస్తే ఎల్ఎంవీ లైసెన్స్ ఉన్న వ్యక్తి బస్సు, ట్రక్కు లేదా రోడ్ రోలర్‌ను కూడా నడపడానికి వీలు కల్పిస్తుందని , దీనివల్ల పౌరుల జీవితాలు ప్రమాదంలో పడతాయని పేర్కొంది. నష్టపరిహారం చెల్లించడానికి బీమా కంపెనీలపై భారం పెరిగే అవకాశం ఉందని భావించిన ఇన్సూరెన్స్ కంపెనీలుత్రిసభ్య ధర్మాసనం తీర్పును సవాలు చేస్తూ సుప్రీంలో 75 పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ పిటిషన్లపై తాజాగా దర్యాప్తు చేసిన జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వం లోని రాజ్యాంగ ధర్మాసనం త్రిసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పునే పూర్తిగా సమర్థిస్తూ ఇన్సూరెన్స్ కంపెనీలు వేసిన పిటిషన్లను కొట్టివేసింది. మోటారు వాహనాల చట్టం (ఎంవీ చట్టం) కింద పేర్కొన్న అదనపు శిక్షణ, అర్హత ప్రమాణాలు 7500 కిలోల కంటే తక్కువ బరువును రవాణా చేసే వాహనాలను నడపాలనుకొనే వ్యక్తులకు వర్తిస్తాయని పేర్కొంది. అంతకంటే ఎక్కువ బరువున్న వాహనాలు ఈ పరిధి లోకి రావని స్పష్టం చేసింది. ఇది డ్రైవర్ల జీవనోపాధికి సంబంధించిన సమస్య కాబట్టి చట్టానికి సవరణలు తీసుకువచ్చి ,, వారికి ఒక మార్గాన్ని చూపాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ సవరణలు రోడ్డు, రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ (ఎంఓఆర్‌టిహెచ్) వద్ద పెండింగ్‌లో ఉన్నాయని అటార్నీ జనరల్ ఆర్. వెంకట రమణి న్యాయస్థానానికి తెలియజేశారు. సరైన సమయంలో వాటిని నోటిఫై చేస్తామన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఇంటిని కూల్చివేయడమేంటని సంబంధిత అధికారులను ప్రశ్నించింది. బాధితుడికి రూ. 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. 2019 లో రోడ్డు విస్తరణలో భాగంగా మహారాజ్‌గంజ్ నివాసి మనోజ్ తిబ్రేవాల్ ఆకాశ్ ఇంటిని అధికారులు కూల్చివేశారు. ఇంటిని ఖాళీ చేయాలని అతడికి ఎలాంటి నోటీసులను పంపించకుండానే ఈ చర్యలకు ఉపక్రమించారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ బాధితుడు సుప్రీం కోర్టును ఆశ్రయించాడు. నాడు దాఖలైన పిటిషన్‌పై తాజాగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వం లోని ధర్మాసనం విచారణ చేపట్టింది. నోటీసులు ఇవ్వకుండా సౌండ్ స్పీకర్ ద్వారా ఇంటిని ఖాళీ చేయాలని చెప్పడం ఆమోదయోగ్యం కాదని ఆగ్రహం వ్యక్తం చేసింది.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
గురువారం 07 నవంబర్ 2024

## రైతాంగానికి మద్దతు ధర కల్పించేందుకు సిసిఐ కొనుగోలు కేంద్రాలు

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్




**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 06 :**మార్కట్లో పత్తి రైతుకు మద్దతు ధర కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ద్వారా సి. సి. ఐ.కొనుగోళ్లు ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. కుభీర్ మండల కేంద్రంలోని సీసీఐ కొనుగోళ్లు ప్రారంభిం చిన సందర్భంగా మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలోనే రైతంగానికి మద్దతు ధరలు పెరిగాయి అన్నారు.. రైతులకు ఇబ్బంది పెట్టవద్దని, అధికారులకు సూచించారు. 8 నుండి 12 తేమ శాతం ఉంటే క్వింటా లుకు 7521 రూపాయల ధర ఇవ్వడం జరుగుతుంద న్నారు.. ప్రైవేట్ మార్కెట్ లో ధర తక్కువ ఉన్న నేపథ్యంలో, రైతులకు ధర రావాలన్న ఉద్దేశ్యం తో సిసిఐ కొనుగోళ్లపై దృష్టి పెట్టడం జరిగిందన్నారు.

## బాసర సరస్వతి క్షేత్ర అభివృద్ధికి మరింత కృషి చేయాలి- శివానంద స్వామీ





**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు ) నవంబర్ 06 :**బాసర ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసర సరస్వతి క్షేత్ర పర్యటనలు భాగంగా శ్రీగిరి పీఠం శివానంద స్వామి ఆలయ అభివృద్ధి కొరకై దేవస్థానం కార్య నిర్వహణ అధికారి విజయ రామారావుతో సమీక్ష జరపడం అందులో భాగంగా సరస్వతి క్షేత్ర ముఖ్య పాత్ర వహించే అష్టముఖి కోనేరును సంరక్షించాలని బాసర క్షేత్రములో ప్రభుత్వ తరపున భేద పాఠశాలను ఏర్పాటు చేయాలని క్షేత్రానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని జరిగింది. సానుకూలంగా స్పందించిన ఈఓ. అనంతరం అమ్మవారి ఆలయాన్ని సందర్శించగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహింపజేసి అమ్మవారి ప్రసాదాన్ని అందజేయడం జరిగింది. కార్యక్రమంలో బాసర గ్రామ ప్రజలు పాల్గొనటం జరిగింది.

## మోహన్ రావు పేటలో పొలంబాట కార్యక్రమం



**కోరుట్ల ( మన వెలుగు ) నవంబర్ 06 :**కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలో పొలంబాట కార్యక్రమంలో భాగంగా రైతులు వారి పొలాల వద్ద స్టార్టర్లు ఫీజులు స్టార్ట్ డబ్బాలు నాణ్యతగా ఉండేలా చూసుకోవాలని,అలాగే లో ఓల్టేజి సమస్య రాకుండా ప్రతి రైతులు కెపాసిటర్ లను అమర్చుకోవడం తప్పనిసరి అని తెలిపారు.విద్యుత్ పరంగా ఏమన్నా సమస్యలు ఉంటే సంబంధిత విద్యుత్ అధికారులకు తెలియజేసి పరిష్క రించుకోవాలన్నారు. పొలాల చుట్టూ అక్రమంగా విద్యుత్ కంచెలు ఎర్పాటు చేయరాదని, తద్వారా రైతులు మరి యు పశువులు విద్యుత్ ప్రమాదాలకు గురికాకుండా చూసుకోవాలని , ఎక్కడైనా ప్రమాదం సంభవించే చోటు ఉంటే మీ అధికారులకు వెనువెంటనే తెలపాలన్నారు.ఈ కార్యక్రమం లో డిఈ టెక్నికల్ గంగారాం, కోరుట్ల టౌన్ ఏడిఈ ఆంజనేయ రావు, కోరుట్ల రూరల్ ఏఈ భూక్య శ్రీనివాస్,రూరల్ సెక్షన్ విద్యుత్ సిబ్బంది గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రజలు , రైతులు పాల్గొన్నారు.

## అమ్మ బాబోయ్ కుక్కల బెడద!

### భయాందోళనకు గురవుతున్న స్థానికులు



**ముధోల్ (మన వెలుగు) నవంబర్ 06 :**మండల కేంద్రమైన ముధోల్లోని వివిధ వార్డుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తుండంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కుక్కల బెడద అధికమవడంతో చిన్నారులు ఆరుబయట ఆడుకోవడా నికి భయపడుతున్నారు. మూగజీవాలతో పాటు మనుషు పై కుక్కలు దాడి చేస్తున్న సంఘటనలు ఇటీవలే పెరిగాయి. ప్రధాన కూడళ్ళలో కుక్కలు గుంపులు గుంపులుగా గుమిగూడుతున్నాయి. ప్రతిరోజు వందల సంఖ్యలో విద్యార్థులు పాఠశాలలకు ప్రధాన రహదారుల గుండా రాకపోకలు కొనసాగిస్తున్నారు. కుక్కలు చిన్నా పెద్ద అనే తేడా లేకుండా దాడి చేయడంతో గాయాలపాలై ఆసుపత్రులకు వెళ్లే వారి సంఖ్య పెరుగుతుంది. రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనాలు- పాదాచారులను వెంబడించి గాయపరిచిన సంఘటనలు సైతం ఎక్కువగానే ఉన్నాయి. ఎక్కడ చూసినా కుక్కల గుంపులు దర్శనం ఇవ్వడంతో అమ్మ బాబోయ్ కుక్కలు బెడదని ప్రజలు అంటున్నారు. అధికారులు స్పందించి ప్రజలను కుక్కల బెడద నుండి కాపాడడానికి అవసరమైన చర్యలను తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మత్స్యకారుల సంక్షేమంపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలి

### ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 06 :**మత్స్యకారుల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నా రు.బుధవారం గడ్డెన్న వాగు ప్రాజెక్టులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేప పిల్లల వదిలే కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ సంవత్సరం 13 లక్షల ఇరవై వేల చేప పిల్లలను ప్రభుత్వం 100 శాతం రాయితీతో పంపిణీ చేస్తుందన్నారు.అయితే గత సంవ త్సరం ఇరవై ఐదు లక్షల చేప పిల్లలు వదిలారని, ఈ సారి ఆలస్యం గా పంపిణి చేశారని, ఈ సారి ప్రభుత్వం ప్రాజెక్ట్ కు 25 లక్షల చేప పిల్లలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మత్స్యకారుల పక్షాన పోరాడుతానన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో 364 చెరువుల్లో మూడు కోట్ల 25 లక్షల చేప పిల్లలను ప్రభుత్వం పంపిణీ చేస్తుంద న్నారు.రాష్ట్ర ప్రభుత్వంమత్స్యకారుల సంక్షేమానికి మరింత రాయితీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇప్ప టికే పంపిణీ ప్రక్రియ ఆలస్యమైనందున అధికారులు త్వరితగతిన చెరువుల్లో చేప పిల్లలను వదలాలని, వారికి మత్స్య సంపద జీవనధారమని సూచించారు. కార్యక్ర మంలో ఫిషరీస్ ఏడి తో పాటు, మత్స్యకార సంఘం నాయకులు, కౌన్సిలర్లు గౌతం పింగ్లే, రావుల సువర్ణ పోశెట్టి, పిఏసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ అబ్దుల్ రజాక్, నాయకులు సోలంకే భీమ్రావు, రమేష్, పండిత్ రావు పటేల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట లింగు రాం, బిజెపి పట్టణ అధ్యక్షులు మల్లేష్, నాయకులు తుమ్మొల్ల దత్తాత్రి,తదితరులు పాల్గొన్నారు.



# ముధోల్ లో ఆస్పత్రి నిర్మాణం కాలేనా



శంకుస్థాపన ఒకచోట...నిర్మాణం ఒక చోట...
మండల వాసుల కోసం జాతీయ రహదారి పక్కన ఎంపిక
ఔట్ పేషెంట్ కే పరిమితమైన ప్రస్తుత ఆసుపత్రి
శిథిలావస్థకు చేరిన అంబులెన్స్
పిల్లర్ల దశలో ఆగిన నిర్మాణ పనులు
జాప్యంతో శిథిలమవుతున్న నిర్మాణం
పనుల నిలిపివేత.. సామాగ్రి దొంగల పాలు

**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 06 :** ముధోల్ మండల ప్రజల కోసం 30పడకల ఆసుపత్రి కల సాకారమయ్యేది ఎన్నడని మండల ప్రజలు వేచి చూడాల్సిందేనా..! ప్రభుత్వం మారినా ఆసుపత్రి నిర్మాణ పనుల్లో పురోగతి లేదు. గత ప్రభుత్వం హయాంలో అప్పటి కలెక్టర్ ముషారఫ్ అలీ స్వయంగా నిర్మాణ స్థలం కోసం ప్రస్తుత ప్రభుత్వ ఆసుపత్రి వెనుక భాగంలో నిర్మించాలని ప్రతిపాదనలు పంపారు. తెలంగాణ వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన తన్నీరు హరీష్ రావు 30పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. శంకు స్థాపన ఒకచోట చేసిన నిపుణుల ఆలోచన, అవసరాల దృష్ట్యా మండల వాసులందరికీ అందుబాటులో ఉండ టానికి జాతీయ రహదారి పక్కన స్థలాన్ని ఎన్నుకొని నిర్మాణ పనులు ప్రారంభించారు. మొదట్లో చురుకుగా కొనసాగిన పనులు పిల్లర్ల స్థాయికి రాగానే పనులు ఆగిపోయాయి. ప్రస్తుతం పిచ్చి మొక్కలతో నిండిపోయి, ఇనుప చువ్వలు తుప్పు పట్టి, శిథిలావస్థకు చేరుకుంది. ఇంకను పనులు ప్రారంభం కావడం ఆలస్యమైతే నాణ్యత లోపించి, భవిష్యత్తులో భవనం ఎంత కాలం సేవలు అందించునని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఔట్ పేషంట్ కే పరిమితం. 20 సంవత్సరాల కింద ఈ ఆసుపత్రిలో ఆసుపత్రి క్వార్టర్ లో వైద్యులు అందు బాటులో వుండేవారు. రోజుకు పదుల సంఖ్యలో ఆపరేషన్స్ అయినటువంటి చరిత్ర కలిగిన ఆసుపత్రి ఔట్ పేషంట్ కే పరిమితం కావడం బాధాకరం. ప్రస్తుతం వైద్యుల, నర్సింగ్ స్టాఫ్ సంఖ్యను పెంచడంతో రోజుకు సరాసరిన 200నుండి 300వరకు రోగులు వస్తున్నారు. రక్త పరీక్షలు నిర్వహిస్తున్నా ఫలితం ఇవ్వడంలో జాప్యం జరుగుతోందని రోగులు ఆవేదనను తెలిపారు. స్థానికంగా సివిల్ సర్జన్ ఉండి, ఆపరేషన్ గదిని అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

**శిథిలావస్థకు చేరిన అంబులెన్స్....**

ముధోల్ ఆసుపత్రిలో అంబులెన్స్ ఉన్నా ఎన్నడూ ఉపయోగించిన వారు లేరు. వానకు నాని, ఎండకు ఎండి, పిచ్చిమొక్కల మధ్య తుప్పు పట్టి శిథిలమవుతున్నా పట్టించుకునే నాథుడు లేరు. ఒకవేళ 30పడకల ఆసుపత్రి పనులు ప్రారంభమై, నిర్మాణం పూర్తయ్యే నాటికి అంబు లెన్స్ తుప్పు పట్టి వినియోగంలోకి వచ్చే అవకాశం ఉండకపోవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో మండల కేంద్రంలో అంబులెన్స్ ఉన్న 108 సేవలే ప్రజలు ఉపయోగించుకుంటున్నారు.

**ప్రజా ధనం పరుల పాలు...**

ఆసుపత్రి పనులు ఆగిపోవడంతో నిర్మాణానికి సంబంధించిన లక్షల విలువ చేసే సామాగ్రి నిర్మాణ స్థలంలో ఎండకు ఎండి, వానకు తడిసి పాడవుతున్నాయి. నిర్మాణ స్థలం పిచ్చి మొక్కలతో నిండిపోవడం, అటు వైపు ఎవరూ కన్నెత్తి చూడకపోవడంతో అదే అదనుగా భావించి సామాగ్రిని అందినకాడికి తీసుకెళ్తున్నారు. కొన్ని తరాల వరకు సేవలందించడానికి 30పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు

# పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4200 ఎకరాలకు సాగునీరు



**ముధోల్ ( మన వెలుగు ) నవంబర్ 06 :**లోకేశ్వరం మండలంలోని పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4200 ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ తెలియజేశారు. బుధవారం లోకేశ్వరం మండలం లోని పిప్రి గ్రామం లో పనులకు భూమి పూజ చేసిన సందర్భంగా అయన మాట్లాడారు.. గత ప్రభుత్వ హయాంలో 58కోట్లు మంజూరు కాగా అప్పటి పాలకులు పట్టించుకోలేదన్నారు.. పిప్రి పేరున ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ఆ గ్రామానికే నిధులు కేటాయించ లేదన్నారు. గ్రామస్తుల కోరిక మేరకు ప్రభుత్వం తో కొట్లాడి అదనంగా 19 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించానన్నారు..మొత్తం 77 కోట్ల రూపాయల నిధులతో పనులు చేపడతా మన్నారు.. రైతంగా సంక్షేమమే తన ధ్యేయమని తలాపున ఉన్న గోదావరి జలాలను వినియోగించుకోని మన ప్రాంతం సస్యశ్యామలం అయ్యేందుకు ముందుకు సాగుతానన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తిస్థాయిలో పూర్తయితే పిప్రి,లోకేశ్వరం, నగర్ బాగాపూర్, ధర్మోరా, గోడిసేరా, రాయపూర్ కాండ్లి, మోలా గ్రామాల్లో 4200 ఎకరాల భూమికి సాగునీరు అందుతుందన్నారు. ప్రతి గుంటకు సాగునీరు అందించడమే తన ధ్యే యమన్నారు. ఇప్పటివరకు పాలకులు సాగునీటిపై దృష్టి సారించకపోవడం మన దురదృష్టం అన్నారు. రైతులంతా సంఘటితంగా ఉండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..

**పిప్రి గ్రామస్తుల సత్కారం.....**


గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పిప్రి గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించడానికి ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ప్రభుత్వం నుండి అదనంగా 19 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ఘనంగా స్వాగతించి, సత్కరించారు.. ఎమ్మెల్యే చొరవతో తమ చిరకాల వాంఛ తీరిందని, 400 ఎకరాలకు సాగునీరు అందితే తమ గ్రామం సస్యశ్యామలమవుతుందన్నారు. నిధులు మంజూరు చేయించిన పటేల్ కు రైతాంగం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రామారావు పటేల్ అపర భగీరథు డి లా వ్యవహరిస్తూ సాగునీటి రంగంపై ప్రత్యేక దృష్టి సారించడం ఇక్కడి రైతులు చేసుకున్న అదృష్టమని అన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ కళాశాల ఇంజనీరింగ్ విద్యార్థులకు సరస్వతి అమ్మవారి ఆశీస్సులు



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) నవంబర్ 06 :**నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో ఉన్నటువంటి బాసర ట్రిపుల్ ఐటీ ఇంజనీరింగ్ విద్యార్థిని, విద్యార్థులకు దేవస్థానం వైదిక బృందం అధికారులు అరుదైన అవకాశాన్ని కల్పించారు.. చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో ట్రిపుల్ ఐటీ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా, వారు ఉన్నత స్థాయిలో ఎదగాలని వారికి దేవస్థానం తరపున అమ్మవారి దర్శనంతో పాటు నిత్య పూజలలో పాల్గొనేందుకు అవకాశం కల్పించారు.. తల్లిదండ్రుల కలలతో పాటు అమ్మవారి ఆలయ చరిత్ర విశిష్టతనను నలుమూలల క్షేత్ర మహిమ తెలిసే విధంగా కార్తీక మాసంలో పౌర్ణమి రోజు విద్యార్థులకు పూజా కార్యక్రమంలో పాల్గొనాలని ట్రిపుల్ ఐటీ కళాశాల వైస్ ఛాన్సలర్ గోవర్ధన్ కు వివరించారు. ముందుగా ఆలయ కార్యనిర్వణాధికారి విజయరామారావు,వైదిక బృందం ఆలయ ప్రధాన అర్చకులు.సంజీవ్ పూజారి,వేద పండితులు నవీన్ శర్మ అమ్మవారి తీర్థ ప్రసాదము వైస్ ఛాన్సలర్ కు అందజేశారు. అనంతరం చదువుల తల్లి విద్యని అందించే అమ్మవారి ఆశీస్సులు ఎంతో అవసరమని పేర్కొన్నారు. దీంతో సానుకూలంగా స్పందించిన వైస్ ఛాన్స్ గోవర్ధన్ అమ్మవారి ఆశీస్సులు ఉంటేనే ఈరోజు ఇంజనీరింగ్ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదుగుతున్నారన్నారు.

# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో మంత్రి సీతక్క, ఆత్రం సుగుణక్క



**నిర్మల్ ప్రతినిధి( మన వెలుగు ) నవంబర్ 06 :**ఆదిలాబాద్: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముమ్మర ప్రచారం చేపట్టింది. రాష్ట్రంలోని ఎస్టీ నియోజకవర్గాలకు తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కను ఇన్చార్జిగా ఏఐసీసీ నియమించింది. ఇందులో భాగంగానే బుధవారం 'అక్కల్కువ' అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి కే.సి.పడవి తరుపున మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క విస్తృత ప్రచారం చేపట్టారు.అస్లీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ అస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రంలో లాగ ప్రజాపాలన అందిస్తామని ఓటర్లకు వివరించారు.

## వృద్ధుల ఆత్మహత్యలపై విచారణ జరపాలి

## సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 06 :**రాష్ట్రంలో వృద్ధులు ఎక్కడ ఆత్మహత్యలకు పాల్పడ్డా వారి మృతి పట్ల విచారణ జరిపించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలో వృద్ధుల ఆత్మహత్యలు-పిల్లల వేధింపులు, అభద్రత,నివారణ అన్న అంశముపై తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియే షన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని అసోసియేషన్ కౌన్సెలింగ్ కేంద్రంలో జిల్లా స్థాయి అవ గాహన సమావేశం నిర్వహించారు. జిల్లాలోని జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామంలో చాట్లపల్లి గంగారాం అనే వృద్ధుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై విచారణ జరపాలని పోలీసులను కోరుతూ అసోసియేషన్ ప్రతినిధులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు,న్యాయవాది హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఆత్మహత్యల వంటి భాదాకర నిర్ణయం తీసుకొని తమ జీవితానికి ముగింపు కోరుతున్న వారిలో ఎక్కువ మంది వృద్ధులే ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాలంలో వారి పోషణను కొందరు కొడుకులు,కొడళ్లు,కూతుర్లు పట్టించుకోక పోవడం , వయోవృద్ధులైన తల్లిదండ్రులను హింసకు గురిచేయడం, బలవంతంగా వారి ఆస్తులను తమ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకోవడం, వంటి విపరీత ధోరణులు కన్పిస్తు న్నాయన్నారు.పలువురు నిరాదరణకు గురైన వయో వృద్ధులు తమ అసోసియేషన్ ను ఆశ్రయిస్తున్నా రని,కౌన్సెలింగ్ చేస్తే కొందరు ఆదరిస్తున్నారని,మరి కొందరు వినక పోతే జిల్లాలోని జగిత్యాల,కోరుట్ల,మెట్ పల్లి డివిజన్ల ఆర్డీవోల వద్దకు వారిని తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. .ఆర్థిక,ఆరోగ్య సమస్యల ఒత్తిళ్లతో వృద్ధులు తీరని అభద్రతకు గురవుతున్నారని ,నివారించడానికి వారిని ఆదరిస్తూ జాగ్రత్తగా చూసుకోవడం వారి కొడుకులు, కొడళ్లకు, కూతుర్లకు, వారి పిల్లలతో సహా అందరి పవిత్ర కర్తవ్యమన్నారు. సీనియర్ సిటిజన్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి బలమైన ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం అత్యవసరమని తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క,సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ల దృష్టికి తీసుకు పోయామన్నారు. వారు సానుకూలంగా స్పందించారన్నారు.కేంద్రప్రభుత్వం 2019 లో పెట్టిన వయోవృద్ధుల సంరక్షణ చట్టంలో ప్రయోజకర సవర ణలను రాజకీయాల కతీతంగా వచ్చే శీతాకాల పార్ల మెంట్ సమావేశాల్లో ఆమోదానికి అన్ని పార్టీలు కృషి చేయాలన్నారు. వృద్ధాప్య జనాభా నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి ఆరోగ్య వ్యవస్థకు కొత్త రూపమివ్వాల్సిన అవసరం ఉందని,సీనియర్ సిటిజన్స్ కు బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు,పోలీస్ స్టేషన్లలో,రవాణా వ్యవస్థల వద్ద ఎక్కువ కాలం నిలబెట్టి ఉంచడం మన దేశ నాగరిక విలువలకు వ్యతిరేకమని ,వారికి సహకారాలు అందించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారనే విషయాన్ని గుర్తుచేశారు. ఈ సమావే శంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత రెడ్డి,బొల్లం విజయ్,ఎం.డి.యాకుబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, కొయ్యడ సత్యనారాయణ, సీనియర్ న్యాయవాది పి.సతీష్ రాజ్,మానాల కిషన్,సింగం గంగాదర్, నారాయణ, భూమయ్య,నక్క ఇంద్రయ్య, కండ్లే గంగాదర్,దుబ్బేశం,సయ్యద్ యూసుఫ్,ఎం.డి.ఎక్బాల్, జాఫర్,కాలగిరి గంగారెడ్డి, కన్నాపురం సుధాకర్,సంజీవ రావు, పబ్బా శివానందం, రాజ్ మోహన్,లక్ష్మీ నారాయణ,ఎం.డి సైఫోద్దీన్ ,హరి ప్రసాద్ యాదవ్,ఉప్పుగల్ల మురళి, మహిళా ప్రతినిధులు శ్రీ మంజరి,జలజ,పద్మ,లక్ష్మీ,జిల్లా,డివిజన్,వివిధ మండలాల సీనియర్ సిటిజన్స్ ,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టివేత



**మెట్ పల్లి ( మన వెలుగు ) నవంబర్ 06:**అక్రమంగా తరలిస్తున్న ఇసుజ లారీని పట్టుకున్న పోలీసులు.బుధవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో మెట్పల్లి ఎంఆర్ఓ ఆదేశాల మేరకు ఎమ్మార్వో ఆఫీసులో విధులు నిర్వహిస్తున్న రాజకుమార్ మరియు సిబ్బంది మెట్ పల్లి శివారులోని వట్టివాగు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కోరుట్ల నుండి నిజామాబా ద్ వెళుతున్న ఎం.హెచ్ 43 వై 9494 నెంబర్ గలా లారీని తనిఖీ చేయగా ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను లారీలో తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని డ్రైవర్ ఆలకుంట కుమార్ ను విచారించగా కథలాపూర్ నుండి ఇసుకను దొంగతనంగా తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఆలకుంట కుమార్ పై కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## కోడిగుడ్డు పచ్చసొనతో కొవ్వు

## పెరుగుతుందా.. నిపుణులు ఏమంటున్నారో

## తెలుసా..?



కోడిగుడ్డు పచ్చసొన తినాలంటే చాలామంది భయపడుతుంటారు. ఎందుకంటే దాంట్లో కొవ్వుల శాతం ఎక్కువగా ఉంటుందని, అది తినడంవల్ల రక్తనాళాల్లో కొవ్వు పెరుగుతుందని ఆందోళన చెందుతారు. కొవ్వు పెరిగితే రక్తనాళాలు మూసుకుపోయి గుండె జబ్బులు వస్తాయని జంకుతుంటారు. ఒంట్లో కొవ్వు పెరిగి స్థూలకాయం వంటి ఇతర అనారోగ్య సమస్యల బారినపడే ప్రమాదం ఉందని ఎక్కువ మంది కోడిగుడ్డు పచ్చసొనను పక్కన పెడుతుంటారు. కానీ అది ఒట్టి అపోహ మాత్రమేనని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి కోడిగుడ్డు పచ్చసొనతో ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు.ఎకోడిగుడ్డు పచ్చసొన అధిక మొత్తంలో కొవ్వులు కలిగి ఉన్నప్పటికీ దాని ద్వారా రక్తంలో కొలెస్టరాల్ స్థాయిలు మాత్రం పెరుగవని హెల్త్ ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు.గుడ్డు పచ్చసొనను తినకపోవడం వల్ల ముఖ్య పోషకాలైన కొలైన్, సెలీనియం, జింక్‌తోపాటు విటమిన్ ఎ, బి, ఇ, డి, కె కూడా కోల్పోతారు. బి కాంప్లెక్స్, విటమిన్ డి లకు ప్రధాన వనరుగా గుడ్డును పేర్కొంటారు.కోడిగుడ్డు పచ్చసొనలో ఐరన్ శాతం అధికంగా ఉంటుంది. దాన్ని మన శరీరం సులువుగా గ్రహిస్తుంది.

# దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్

## మార్కెట్లలో హైదరాబాద్ ఒకటిగా

## అవతరించింది- సత్యం శ్రీరంగం




**కూకట్పల్లి ( మన వెలుగు ) నవంబర్ 06 :**కేటీఆర్ గత పది సంవత్సరాల మీ దరిద్రమైన పాలన ప్రజలు ఇంకా మరిచిపోలేరు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. రాష్ట్రంలో బిల్డర్లు పర్మిషన్ లు తీసుకోవడమే కష్టమైందని, కేవలం బ్లాక్ మెయిల్ దందా కోసమే హైడ్రాను తీసుకొచ్చారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కెటిఆర్ పదకొండు నెలలవుతున్నా ముఖ్యమంత్రి రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి ఒక్క మంచి నిర్ణయం తీసుకోలేదని అనడానికి మీకు నోరెలా వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంవత్సరం బడ్జెట్లో కేవలం హైదరాబాద్ నగరానికి పదివేల కోట్ల రూపాయలు కేటాయించింది. ఈ హైదరాబాద్ నగరం ఇంతగా అభివృద్ధి చెందడానికి కారణం, రియల్ ఎస్టేట్ రంగాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లింది 2004 -2009 వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కేటీఆర్ ఆదాయం గురించి చెప్తున్నారు గత సంవత్సరం కంటే ఈ జులై సెప్టెంబర్ నెలలో 19500 యూనిట్ల ప్లాట్లు అమ్మడం జరిగిందని, దాదాపుగా గతేడాది కంటే ఏడు శాతం అధికంగా ఆదాయం వచ్చిందని రిజిస్ట్రేషన్ డిపార్ట్మెంట్, రెవిన్యూ రికార్డ్స్ చెప్తున్నాయని అన్నారు. కేటీఆర్ బిల్డర్లు పర్మిషన్ లు తీసుకోవడమే కష్టమైందని అంటున్నారు హైటెక్స్ లో నేరెడ్కో ఆధ్వర్యంలో ప్రాపర్టీ షో పెడితే ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క , మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వచ్చి బిల్డర్లకు మనో ధైర్యాన్ని కల్పించి మీకు తోడుగా ఉంటామని మీరు చేపట్టే అన్ని కార్యక్రమాలకు మేము అండగా ఉంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజలకి వ్యాపారస్తులకు అందరికి అనుకూలమైన ప్రభుత్వమని అన్నారు. కేవలం బ్లాక్ మెయిల్ దందా కోసమే హైడ్రాను తీసుకొచ్చారని అన్నారు. హైడ్రా అనేది స్వచ్ఛమైన హైదరాబాద్ నగరాన్ని అందించడానికి నాళాలు, చెరువులు కబ్జాలు, అక్రమ కట్టడాలు అరికట్టడానికి, ప్రభుత్వ భూములు కాపాడడానికి తీసుకొచ్చిందని అన్నారు. ఈ హైదరాబాద్ నగరం భ్రష్టు పట్టడానికి, చెరువులు నాళాలు కబ్జాలకు, అక్రమ కట్టడాలకు మీ ఎమ్మెల్యేలు మీరే కారణం కాదా అని ప్రశ్నించారు. కేవలం ఈ పదకొండు నెలల కాలంలో నిర్మాణ రంగం కిందామీదయ్యింది అంటున్నారు. గత పది ఏళ్లలో మీరు తీసుకున్న నిర్ణయాలు కాదా, మున్సిపల్ శాఖ మంత్రిగా మీరు ఇచ్చిన పర్మిషన్ లు కాదా, మీ నాయన ప్రభుత్వ భూములు అమ్మి హైప్ చేసింది మీరు కాదా ఆ తప్పులన్నీ మీరు చేసి కాంగ్రెస్ వల్లే ఇలా అయిపోతుందని చెప్పటానికి బుద్ధి ఉండాలని అన్నారు.

# బాసర గోదావరి వద్ద విషాదం తండ్రి కూతురు గల్లంతు



**కొనసాగుతున్న గాలింపు చర్యలు**

**తల్లిని కాపాడి ఒడ్డుకు చేర్చిన స్థానికులు**

**అప్పుల బాధ తట్టుకోలేక కఠిన నిర్ణయం**

**మూడు లక్షల అప్పుకు చక్ర వడ్డీతో వేధింపులు**

**నిర్మల్ ప్రతినిధి ( మన వెలుగు) నవంబర్ 06 :** పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం సమీపాన పుణ్య నది గోదావరి ఉండగా బుధవారం సాయంత్రం సమయంలో నిజామాబాద్ పట్టణానికి చెందిన భార్యా-భర్త కూతురుతో కలిసి బాసర పుణ్యక్షేత్రానికి చేరుకొని గోదావరి వద్ద స్కూటీపై వచ్చి నది పక్కన స్కూటీ ఆపి వంతెన నుండి ముగ్గురు దూకి ఆత్మహత్యకు ప్రయత్నించగా అక్కడున్న స్థానికులు గమనించి గజయితగాళ్లతో గాలింపు చర్యలు కొనసాగించగా తల్లి క్షేమంగా బయటపడగా తండ్రి నీట మునిగి చనిపోయారు. కూతురు కనిపించకపోవడంతో పోలీసుల గజ ఈతగాళ్లు సాయంత్రం రాత్రి వరకు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నాల్కల్ రోడ్లో వేణు అతని భార్య అనురాధ కూతురు పూర్ణిమ ఉంటున్నారు. వేణు స్థానికంగా చిరు వ్యాపారం చేస్తూ కుటుంబ భారాన్ని పోషిస్తున్నాడు. వ్యాపారం కోసం గంజ్ మార్కెట్లో రోషన్ వికాస్ దగ్గర వేణు రూపాలు 3 లక్షల దాకా అప్పు చేశాడు. ఈ మొత్తానికి చక్రవడ్డీ కట్టాలని రోషన్ వికాస్ వేధింపులకు గురి చేయడంతో డబ్బులు చెల్లించకపోతే మనుషలను పంపించి వేణు భార్య కూతురును వివస్త్రను చేస్తామని వేణు బెదిరించినట్లు తెలిపారు. ఓవైపు వ్యాపారం అనుకున్నంత సాగకపోవడం మరోవైపు వడ్డీ వ్యాపారులు వేదింపులు ఈ క్రమంలో వేణు మనస్థాపానికి గురయ్యారు. భార్య బిడ్డలతో కలిసి ఆత్మహత్య శరణ్యమని నిర్ణయించుకుని బాసర చేరుకొని గోదావరి నదిలో దూకారు. స్థానికులు రక్షించడంతో ప్రాణాలతో బయటపడ్డ అనురాధ అప్పుల వాళ్లు వేధింపులను బయట పెట్టింది. ఆమె ఫిర్యాదు మేరకు ముథోల్ సిఐ జి. మల్లేష్, బాసర ఎస్సై గణేష్ కేసు నమోదు చేసుకుని గల్లంతైన కూతురు కోసం ప్రత్యేక పడవలు పోలీసులు స్థానిక గజతగాళ్లు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ముథోల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి దాదాపు 100కు పైగా ఆత్మహత్యలు చేసుకోగా 11 నెలలో 28 మంది వివిధ కారణాలవల్ల కొందరు యువకులు జంటలు ఆత్మహత్యలకు పాల్పడి ఉంటారని గోదావరి వంతెన నుండి మొదటి ఘాట్ వరకు నిజాంబాద్ జిల్లా ఎంచా నుండి వంతెన మార్గాన ప్రత్యేక కవచం ఏర్పాటు చేసి సీసీ కెమెరాలతో నిఘపెట్టాలని, ఇక్కడ ఎవరైతే అనుమానస్పదంగా తిరుగుతూ ఉంటారు వారిని కౌన్సిలింగ్ ఇవ్వాలని ఇప్పటికే స్థానిక పోలీసులను ఆదేశాలు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. వారి వెంట ముథోల్ ఎస్సై సాయికుమార్, బాసర ఎస్సై గణేష్ పోలీసులు పలువురు ఉన్నారు.

# సైబర్ మోసాలపై సీనియర్ సిటిజన్స్ కు అవగాహన





**జగిత్యాల ప్రతినిధి ( మన వెలుగు ) నవంబర్ 06 :**పెరుగుతున్న సాంకేతికతకు అనుగుణంగా రెట్టింపుగా పెరుగుతున్న సైబర్ మోసాలను అరికట్టడంలో భాగంగా సైబర్ సెక్యూరిటీ సెల్ పనిచేస్తుంది. సైబర్ మోసాలను నివారించడంలో భాగంగా జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు సైబర్ జాగృత్ లో భాగంగా బుధవారం సీనియర్ సిటిజన్స్ కు అవగాహన కార్యక్రమాన్ని జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ వారు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ మరియు ఇంటర్నెట్ టెక్నాలజీ బాగా పెరిగిపోయి ప్రతి ఒక్కరికి అందుబాటులో స్మార్ట్ మొబైల్స్ అలాగే ఇంటర్నెట్ అలాగే ఐ పాడ్స్ అందుబాటులో ఉంటున్నాయి. నగదు బదిలీలు బ్యాంకింగ్ వ్యవహారాల కోసం ప్రతి ఒక్క వినియోగదారుడు కూడా ఇంటర్నెట్ పై ఆధారపడినారు. ప్రతిరోజు చాలా లావాదేవీలను వ్యక్తిగతంగా మొబైల్ ఫోన్ల ద్వారా వినియోగదా రకాలు సీనియర్ సిటిజన్స్ కూడా సైబర్ మోసగాళ్ల బారినపడి ఆర్థికంగా నష్టపోతున్నారు, ఎవరు కూడా సైబర్ మోసగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని ఉద్దేశంతో సీనియర్ సిటిజన్స్ కోసం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశాము అని తెలిపారు. ఫేస్బుక్, వాట్సప్, స్కైప్, ఇంస్టాగ్రామ్, ట్విట్టర్ ఇలా అనేక సామాజిక మాధ్యమాల ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలకు మెసేజ్ లు పంపిస్తూ ఫోన్ చేస్తూ బహుమతులు వచ్చాయి, మంచి ఆఫర్స్ ఉన్నాయి, సీనియర్ సిటిజన్స్ కోసం హెల్త్ స్కీములు ఉన్నాయి, ఇన్సూరెన్స్ స్కీములు ఉన్నాయి, ప్రమాదం జరిగినది, హాస్పటల్ లో డబ్బు కట్టాలి, ఆధార్ అప్డేట్ చేయాలి, బ్యాంక్ కు ఫోన్ నంబర్ లింక్ చేయాలి అంటూ ఇలా సామాజిక మాధ్యమాల ద్వారా లేదా మొబైల్ ఫోన్కు ఎస్ఎంఎస్ ద్వారా లేదా బ్లూ లింకు ద్వారా సమాచారాన్ని చేరవేసి మీ వ్యక్తిగత వివరాలను అందులో నమోదు చేయమంటారు అలాగే బ్యాంక్ అకౌంట్ వివరాలు ఓటిపి వివరాలను చెప్పమం టారు ఎవరు కూడా అలాంటి సందేశాలను నమ్మి వ్యక్తిగత వివరాలను అపరిచితులకు ఇవ్వవద్దని తెలిపారు. మీకు ఫలానా కంపెనీ ద్వారా బహుమతి వచ్చింది ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకుని రిజిస్ట్రేషన్ చార్జీలు చెల్లించాలి అని బురిడీ కొట్టిస్తారు, మీకు తెలిసిన వారి సోషల్ మీడియా అకౌంట్స్ హ్యాక్ చేసి మెసేజ్ లు పెడుతూ హాస్పిటల్ ఖర్చులు ఉన్నాయి ప్రమాదం జరిగింది అర్జెంటుగా డబ్బులు కావాలని మోసం చేస్తారు ఇలాంటి మెసేజ్లకు స్పందించి ఎవరు కూడా డబ్బులు పంపించవద్దు దానిలో నిజానిజాలు ముందుగా తెలుసుకోవాలి అన్నారు, మీ బ్యాంక్ అకౌంట్ లేదా ఏటీఎం లేదా క్రెడిట్ కార్డు అప్డేట్ చేయాల్సి ఉంది అని ఓటిపి వస్తుంది అని తెలిపి ఓటిపి వివరాలు తెలుసుకొని మోసాలు చేసి ఆర్థిక నష్టాలు చేస్తారు. ఆధార్ కార్డును బ్యాంక్ అకౌంట్ కు అనుసంధా నం చేయాలని మోసాలకు పాల్పడతారు. మీ పిల్లలు, బంధువులు డ్రగ్స్ కేసులో, పాస్ ఫోర్ట్ కేసులో ఇరుక్కు న్నారు మేము ముంబై, ఢిల్లీ పోలీసును మాట్లాడుతు న్నాము అని తెలిపి వాళ్ళని కేసు నుండి కాపాడాలంటే మీరు కొంత డబ్బు చెల్లిస్తే వారిని కేసులో లేకుండా చూస్తామని భయపెట్టి డబ్బులు వసూలు చేస్తారు ఇలాంటి వాటిని అసలు నమ్మవద్దు. మీరు పలానా వస్తువు కొన్నందుకు మీకు బహుమతి వచ్చింది ఆ బహుమతి అమౌంట్ మీరు అకౌంట్లో క్రెడిట్ చేసుకోవా లంటే మేము పంపే క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి డబ్బులు మీ అకౌంట్లో క్రెడిట్ చేసుకోవచ్చు అని ఫోన్ ద్వారా తెలుపు తారు అలాంటివి అసలు నమ్మవద్దు. అపరిచితులు వీడియో కాల్ చేసినప్పుడు తెలియకుండా వీడియో కాల్ అటెండ్ చేయవద్దు ఆ వీడియో కాల్ వెనకాల నగ్నంగా ఉండే స్త్రీ ఉండి మిమ్మల్ని బ్లాక్మెయిల్ చేసి డబ్బులు వసూలు చేసే అవకాశం ఉంది అన్నారు.ఎవరైనా సైబర్ మోసాల బారిన పడినట్లు గుర్తిస్తే గుర్తించిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు, %షుషు.షువవతీ-షతీఅవవ.స్త్రశీజ.ఱఅ% కు పిర్యాదు చేస్తే అకౌంట్ ఫ్రీజ్ చేసి మీ డబ్బు ఇప్పించే అవకాశం ఉంటుంది అన్నారు.

# చుక్కేసి చక్కగా పడుకుండు సారూ...



## మద్యానికి బానిసైన ఉపాధ్యాయుడు

## ఆందోళనలో విద్యార్థులు

**కోదాడ ( మన వెలుగు ) నవంబర్ 06 :**ఉపాధ్యాయుడు అంటే పదిమందికి మార్గదర్శం. వారు చెప్పే విద్యాబుద్ధులు విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయి. అలా అనేకమంది విద్యార్థులను ఉపాధ్యాయు లు తీర్చిదిద్ది ఉన్నత స్థానాలలో నిలబెట్టారు. కానీ కొన్ని చోట్ల ఉపాధ్యాయులు చేస్తున్న పని వల్ల విద్యావ్యవస్థకు మాయని మచ్చగా కనిపిస్తుంది. విద్యాబుద్ధులు చెప్పాల్సిన ఓ ఉపాధ్యాయుడు మద్యానికి బానిసైవిద్య వ్యవస్థకు చెడ్డ పేరు తెస్తున్న ఘటన సూర్యాపేట జిల్లా మోతె మండలం రామాపురం తండాలో చోటుచేసుకుంది. ఇక్కడ కనిపిస్తున్న వ్యక్తి పేరు ఉపేందర్. రామాపురం తండాలో ఎస్జీటీ ఉపాధ్యాయుడిగా గత మూడేళ్ళుగా పనిచేస్తున్నాడు. ఈ ఉపాధ్యాయుడికి మద్యం లేనిదే పూట గడవదు. ప్రతిరోజు పాఠశాలలో మద్యం, ధూమ పానం తాగాల్సిందే. నిత్యం పుష్టిగా తాగి తరగతి గదిలోనే పడుకోవడం ఆనావతిల మారింది. విద్యార్థులకు ప్రతిరోజు దినదిన గండంలా మారిన ఉపేందర్ను సస్పెండ్ చేయాలని గ్రామస్థులు, విద్యార్థులు ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించిన ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మహాదానం.. మనమూ చేద్దాం!

**మన రక్తం మనల్ని బతికిస్తుంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఇతరుల జీవం నిలబెడుతుంది. రక్తం అమృతభాండం లాంటిది. పంచుకున్నకొద్దీ పెరుగుతుంది. ప్రమాదాల్లోనో, ప్రసూతి సమయంలోనో, శస్త్ర చికిత్సల కారణంగానో ఎవరికి రక్తం అవసరమైనా.. స్వచ్ఛందంగా అందిద్దాం. మన రక్తంలో మానవత్వం ప్రవహిస్తున్నదని నిరూపించుకుందాం శరీరంలోని వివిధ అవయవాలకు ప్రాణవాయువును చేరవేసే వాహకం.. రక్తం. మనిషికి శ్వాస ఎంత ముఖ్యమో, రక్తమూ అంతే ప్రధానం. శ్వాస ద్వారా మనం తీసుకున్న ప్రాణవాయువును ప్రధాన అవయవాలైన.. గుండె, మెదడు, ఊపిరితిత్తులు, మూత్రపిండాలతో పాటు అన్ని అంతర్గత భాగాలకూ అందిస్తుంది రక్తం. రోడ్డు ప్రమాదాలు, ఇతర సంఘటనలు జరిగినప్పుడు రోగి శరీరంలోని రక్తం ధారాపాతంగా బయటికి పోతుంది. ఫలితంగా ఒంట్లోని రక్తం తగ్గిపోతుంది. మెదడు, గుండె తదితరాలకు రక్త సరఫరా నిలిచిపోవడంతో.. ఆక్సిజన్ కూడా అందదు. వివిధ అవయవాలు పనిచేయడం మానేస్తాయి.ఈ పరిస్థితుల్లో రోగి మరణించే ఆస్కారమూ ఉంది. కాబట్టే ప్రమాదాల్లో తీవ్ర రక్తస్రావానికి గురైనవారికి తక్షణం రక్తం ఎక్కిస్తారు వైద్యులు. మహిళల విషయానికొస్తే.. చాలా మందికి కాన్పుల సమయంలో రక్తస్రావం జరుగుతుంది.**



అలాంటప్పుడు బయటి నుంచి రక్తం అవసరం అవుతుంది. గుండె, కాలేయం, కిడ్నీలు తదితర భాగాలకు శస్త్రచికిత్సలు జరిగినప్పుడు, ఇతర ఆపత్సమయాల్లోనూ రోగులకు రక్తం ఎక్కించాల్సిందే. ఆలస్యమైనకొద్దీ ప్రాణగండమే. ఈ క్రమంలోనే రక్తదానానికి ప్రాధాన్యం పెరిగింది. రక్తదాన ఆవశ్యకతను జనంలోకి తీసుకెళ్లి.. రక్తదాతలను ప్రోత్సహించే క్రమంలో ఏటా జూన్ 14ను 'ప్రపంచ రక్తదాతల దినోత్సవం'గా జరుపుకొంటారు. ఎముక మజ్జ రక్తానికి జన్మస్థానం. తొమ్మిది రకాలు రక్తంలో ఎనిమిది ప్రధాన గ్రూపులతోపాటు, మరొక అరుదైన గ్రూపు కూడా ఉంది. ఆ ఎనిమిదిలో నాలుగు పాజిటివ్ అయితే, నాలుగు నెగెటివ్. సుమారు 90 శాతం మంది పాజిటివ్ గ్రూపులకు చెందిన రక్తాన్నే కలిగి ఉంటారు. అందులో ఎక్కువ మంది 'ఒ-పాజిటివ్' పరిధిలోకి వస్తారు. రెండో స్థానంలో 'ఎ-పాజిటివ్', మూడో స్థానంలో 'బి-పాజిటివ్', నాలుగో స్థానంలో 'ఎబి-పాజిటివ్' ఉంటారు. ఇవి కాకుండా.. ఎ-నెగెటివ్, బి-నెగెటివ్, ఎబి-నెగెటివ్, ఒ-నెగెటివ్ గ్రూపులూ ఉంటాయి. ఈ ఎనిమిదింటిలో 'ఎబి-నెగెటివ్' అరుదైంది. ప్రతి వెయ్యిమందిలో ఆరుగురికి మాత్రమే ఈ గ్రూపు రక్తం ఉంటుంది. ఇక, అన్నిటికంటే అపురూపమైంది 'బాంబే బ్లడ్ గ్రూప్'.

### అత్యవసర పరిస్థితుల్లో

ఒ-పాజిటివ్ రక్తాన్ని అత్యవసర పరిస్థితుల్లో పాజిటివ్ గ్రూప్‌కు చెందిన.. అంటే ఎ-పాజిటివ్, బి-పాజిటివ్, ఎబి-పాజిటివ్ వ్యక్తులకు ఎక్కించవచ్చు. కానీ, నెగెటివ్ గ్రూపులకు అంటే.. ఎ-నెగెటివ్, బి-నెగెటివ్, ఎబి-నెగెటివ్, ఒ-నెగెటివ్ గ్రూపుల వారికి అస్సలు ఎక్కించకూడదు. అలా చేస్తే ప్రాణాంతకం కూడా. ఒ-నెగెటివ్ రక్తాన్ని మాత్రం అన్నిరకాల పాజిటివ్, నెగెటివ్ గ్రూపుల రోగులకు ఎక్కించవచ్చు. అందుకే దీన్ని 'యూనివర్సల్ డోనర్' అని పిలుస్తారు.

### బాంబే బ్లడ్‌గ్రూప్

1952లో మొదటి సారిగా డాక్టర్ భేండే అనే వైద్యుడు.. ముంబైలో ఈ అరుదైన గ్రూపును గుర్తించారు. కాబట్టే, దీనికి బాంబే బ్లడ్‌గ్రూప్ అని పేరు పెట్టారు. పదివేల మందిలో ఒకరికి మాత్రమే ఈ తరహా రక్తం ఉంటుంది. బాంబే గ్రూపు వ్యక్తులకు ఆ గ్రూపునే ఎంచుకోవాలి. మరే ఇతర రకాన్నీ ఇచ్చేందుకు వీలులేదు.

### ఏం ఉంటాయి?

సాధారణంగా దాతల ద్వారా సేకరించిన రక్తం నుంచి రెండు రకాల ద్రవాలను, రెండు రకాల కణాలను తీస్తారు. అందులో ముఖ్యమైంది 'ప్యాక్డ్ రెడ్ బ్లడ్‌సెల్స్'. 'రెడ్ బ్లడ్‌సెల్స్' అనీ అంటారు. రక్తంలో ఎర్ర రక్తకణాలు, తెల్ల రక్తకణాలు, ప్లేట్‌లెట్స్, ప్లాస్మా.. అనే అనే నాలుగు ప్రధాన పదార్థాలు ఉంటాయి. వీటినే 'కాంపొనెంట్స్'గా వ్యవ హరిస్తారు. ఒక వ్యక్తి నుంచి సేకరించిన రక్తాన్ని ప్రత్యేక పద్ధతి ద్వారా వేరు చేస్తారు. ఆ ప్రక్రియలో ఎర్ర రక్తకణాలన్నీ అడుగు భాగానికి చేరుకుంటాయి. ప్లాస్మా పైకి తేలుతుంది. ప్లేట్‌లెట్స్ మధ్యభాగంలో ఉండిపోతాయి. వీటిని ప్రత్యేక పద్ధతి ద్వారా వేరుచేస్తారు. అవసరాన్ని బట్టి రోగులకు ఎర్ర రక్తకణాలు, ప్లాస్మా, ప్లేట్‌లెట్స్ ఎక్కిస్తారు.

### ఎర్ర రక్తకణాలు

ఎర్రరక్త కణాలున్న ద్రవాన్ని రెడ్ బ్లడ్‌సెల్స్(ఆర్‌బీసీ) అంటారు. ఎర్ర రక్తకణాలు శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను చేరవేస్తాయి. ఎర్ర రక్తకణాలను 43 రోజుల పాటు నిల్వ ఉంచవచ్చు. గుండె, కాలేయం, కిడ్నీ మార్పిడి వంటి శస్త్ర చికిత్సలు, కాన్పులు, ప్రమాదాల సమయంలో ఎక్కిస్తారు. పరిస్థితి తీవ్రతను బట్టి రక్తహీనత ఉన్న వారికి కూడా ఎర్ర రక్త కణాలను అందిస్తారు.

### ప్లేట్‌లెట్స్

ప్లేట్‌లెట్స్ రక్తస్రావాన్ని అరికడతాయి. శరీరం నుంచి ధారాపాతంగా కారిపోకుండా అడ్డుపడతాయి. శస్త్ర చికిత్సలు, రోడ్డు ప్రమాదాల్లో రోగికి తీవ్ర రక్తస్రావం జరిగినప్పుడు.. ఈ కణాలను ఎక్కిస్తారు. క్యాన్సర్, డెంగ్యూ వంటి విషజ్వరాలు ప్రబలినప్పుడు రోగి శరీరంలో ప్లేట్‌లెట్స్ తగ్గుతాయి. అప్పుడు కూడా ఈ కణాల అవసరం ఏర్పడుతుంది. ప్లేట్‌లెట్స్ కణాలను ఐదు రోజులు నిల్వ చేయవచ్చు.

### ప్లాస్మా ద్రవం

అగ్ని ప్రమాద బాధితులకు ఎక్కువగా ప్లాస్మా ఎక్కిస్తారు. ఇలాంటి సందర్భంలో ఒంటిమీది చర్మం కాలిపోయి మాంసం తేలుతుంది. రక్తంలోని ద్రవ పదార్థం ఆవిరైపోతుంది. ప్లాస్మాకు శరీరంలోని విష పదార్థాలను నిరోధించే శక్తి ఉంటుంది. కాలిన గాయాల వల్ల ప్లాస్మా ఆవిరైపోవడంతో శరీరంలో విషపదార్థాలు పేరుకుంటాయి. దీన్నే 'ఇన్‌ఫెక్షన్' అంటారు. ప్లాస్మా తగ్గేకొద్దీ ఇన్‌ఫెక్షన్స్ పెరిగిపోతాయి. ప్లాస్మాను నిర్దిష్ట ఉష్ణోగ్రతల వద్ద సంవత్సరం పాటు నిల్వ ఉంచవచ్చు. అగ్ని ప్రమాద బాధితులకు, దీర్ఘకాలిక కాలేయ వ్యాధిగ్రస్తులకు ప్లాస్మాను ఎక్కువగా వినియోగిస్తారు. అలాంటివారికి సంజీవినిలా పనిచేస్తుంది.

### రక్త దానానికి అర్హతలు

సాధారణంగా, రక్తదాన సమయంలో ఒక వ్యక్తి నుంచి 450 మిల్లీ లీటర్ల రక్తాన్ని సేకరిస్తారు. రక్తం సేకరించే ముందు దాతకు కొన్ని పరీక్షలు చేస్తారు. రక్తదానం చేసేవారికి కొన్ని అర్హతలు కూడా ఉండాలి. పద్దెనిమిదేండ్లు నిండాలి. అరవై ఏండ్లలోపు వారై ఉండాలి. మానసికంగా, శారీరకంగా ఆరోగ్యవంతులై ఉండాలి 60 కిలోలకు పైగా బరువు కలిగి ఉండాలి. రక్తపోటు సాధారణంగా ఉండాలి.రక్తంలో హిమోగ్లోబిన్ తగినంత ఉండాలి.చర్మవ్యాధులు ఉండకూడదు.హెచ్ఐవీ తదితర అంటువ్యాధులు ఉండకూడదు.రక్తదానం చేసిన సుమారు 21 రోజుల్లో శరీరం ఆ లోటును భర్తీ చేసుకుంటుంది.కాబట్టి, ఒకసారి రక్తదానం చేసినవారు, కనీసం మూడు మాసాల తరువాత మరో రక్తదానానికి సిద్ధం కావచ్చు. ఇంకో ప్రాణాన్ని నిలబెట్టడానికి సంసిద్ధత వ్యక్తం చేయవచ్చు. రక్తదానాన్ని మించిన మహాదానం లేదు. రక్తం ఇవ్వడం అంటే.. అమృతాన్ని ప్రసాదించడమే. అపోహలను, భయాలను వదిలిపెట్టి అర్హులంతా రక్తదానానికి ముందుకు రావాలి. కాకపోతే రక్తదానానికి వెళ్లేముందు కొన్ని జాగ్రత్తలూ అవసరం. ముందురోజు కంటినిండా నిద్రపోవాలి. రక్తదానానికి ముందు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. పుష్కలంగా మంచినీళ్లు తాగాలి. దీర్ఘకాలంగా ఏవైనా మందులు వాడుతుంటే.. ఆ విషయాన్ని తెలియజేయాలి.

### రక్తం తగ్గిపోతే..

రక్తం లేకపోతే మనిషి బతకలేడు. శరీరంలో ప్రవహించే రక్తం మెదడు, గుండెతో పాటు ఇతర అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరా చేస్తుంది. రక్త ప్రసరణ తగ్గిపోయినా, సరఫరా నిలిచిపోయినా.. మెదడు పనిచేయడం మానేస్తుంది. రక్తహీనత వల్ల ముఖ్యంగా బీపీ పడిపోతుంది. అంటే రక్తప్రసరణ ప్రవాహ తీవ్రత తగ్గుతుంది. దీనివల్ల మెదడుకు ప్రాణవాయువు అందదు. దీంతో మెదడు చైతన్యహీనం అవుతుంది. 'బ్రెయిన్‌డెడ్' అంటే ఇదే. రక్త ప్రసరణ ఆగిపోతే మెదడు 3 నుంచి 5 నిమిషాలకు మించి పనిచేయదు. ఈ సమయం దాటితే నిర్జీవ స్థితికి చేరుకుంటుంది. రక్తహీనత వల్ల దెబ్బతినే రెండో ప్రధాన అవయవం గుండె. రక్తప్రసరణ ఆగిన 30 నుంచి 45 నిమిషాల వరకు మాత్రమే కనాకష్టంగా పనిచేస్తుంది. అంతకు మించితే శాశ్వతంగా ఆగిపోతుంది.


# ప్రతీరోజూ రాత్రి ఈ జాగ్రత్తలతో డయాబెటిస్ కంట్రోల్!!



డయాబెటిస్.. దీర్ఘకాలిక వ్యాధి. డయాబెటిస్ ను సకాలంలో నియంత్రించకపోతే అది హార్ట్ స్ట్రోక్ ను, బ్రెయిన్ స్ట్రోక్ ను కూడా కలిగిస్తుంది. సరైన ఆహారం తీసుకుంటూ, జీవనశైలి విధానాన్ని మార్చుకుంటే డయాబెటిస్ ప్రభావాన్ని కొంతమేరకు తగ్గించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించాలి అనుకుంటే కచ్చితంగా తీసుకునే ఆహారంలో కార్బోహైడ్రేట్లను తగ్గించి, ప్రోటీన్లు పెంచుకోవాలి. మంచి ప్రోటీన్లు ఉన్న ఆహారాన్ని తీసుకుంటే డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. డయాబెటిస్ ను అదుపులో ఉంచుకోవడానికి రాత్రిపూట కొన్ని జాగ్రత్తలు పాటిస్తే మంచిదని నిపుణులు చెబుతున్నారు. డయాబెటిక్ బాధితులు రాత్రివేళ చిరుతిండ్లు తినకూడదు. డయాబెటిక్ బాధితులు రాత్రిపూట తక్కువ తినాలి. అది కూడా ఏడు గంటల లోపే డయాబెటిక్ బాధితులు భోజనం చేయడం మంచిదని సలహా ఇవ్వబడింది. రక్తంలో చక్కెర స్థాయిలు నిర్వహించడం కోసం డయాబెటిస్ బాధితులు ప్రతి రోజూ 7 నుండి 8 గంటల సేపు నిద్రపోవాలని సూచిస్తున్నారు. ఇటీవల కాలంలో జరిగిన అతిపెద్ద రైలు ప్రమాదాలు ఇవే ఇక ప్రతిరోజు రాత్రి పడుకునే ముందు ఒక కప్పు చామంతి టీ తాగితే డయాబెటిస్ అదుపులోకి వస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇక నిద్రకు ముందు వాకింగ్ చేయడం కూడా డయాబెటిస్ బాధితులకు మేలు చేస్తుందని చెబుతున్నారు. ప్రతిరోజు రాత్రి పడుకునే ముందు ఏడు నుంచి ఎనిమిది పప్పులు నానబెట్టిన బాదం పప్పు తినడం వల్ల కూడా షుగర్ లెవెల్ అదుపులోకి వస్తుంది. అలాగే ప్రతిరోజు రాత్రి సమయంలో నానబెట్టిన మెంతుల నీళ్లు తాగుతూ, నానబెట్టిన మెంతులు తింటే కూడా డయాబెటిస్ కంట్రోల్ లో ఉంటుంది. మెంతులు హైపో గ్లైసీమిక్ లక్షణాలను కలిగి ఉంటాయి. అవి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే రాత్రి భోజనం చేసిన తర్వాత మరియు పడుకునే ముందు 15 నిమిషాల పాటు వజ్రాసనంలో కూర్చుంటే రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. తిన్న ఆహారం ఈజీగా జీర్ణమవుతుంది. అందుకే డయాబెటిస్ ను కంట్రోల్ చేసుకోవాలనుకునే వారు రాత్రివేళల్లో ఈ చిన్న చిన్న చిట్కాలను పాటించాలని సూచిస్తున్నారు.

# ఈ పండ్లు తింటే వయస్సు గుర్తించలేనంత యవ్వనంగా.. నిత్య నూతనంగా..

మనలో చాలామంది సంవత్సరం గడుస్తున్న కొద్దీ వయసు మీద పడుతుందని తెగ బాధ పడుతూ ఉంటారు. వయసు కనపడనీయకుండా ఉండటంకోసం యాంటీ ఏజింగ్ క్రీములు, సీరమ్ లు వాడుతూ ఉంటారు. అయితే అవేవీ అవసరం లేకుండానే యాంటీ ఏజింగ్ ఫ్రూట్స్ ఆహారంలో భాగంగా చేసుకుంటే యవ్వనంగా, నిత్యనూతనంగా కనబడతారని, వయసు అసలు గుర్తుపట్టలేనంతగా యంగ్ గా మారతారని చెబుతున్నారు. వయసు కనబడనివ్వకుండా, అందాన్ని ఇనుమడింపజేసే ఆ పండ్లు ఏమిటో తెలుసుకుందాం. ఆరోగ్యాన్ని మరియు ఆరోగ్యకరమైన చర్మాన్ని కాపాడుకోవడానికి ఆహారంతోపాటు జీవనశైలి ముఖ్యమైన పాత్రను పోషిస్తుంది. జీవనశైలిలో మార్పులతో పాటు ఆహారంలో కొన్ని యాంటీ ఏజింగ్ ఫ్రూట్స్ ను చేర్చుకుంటే యవ్వనంగా కనిపిస్తారు. ఇటీవల కాలంలో జరిగిన అతిపెద్ద రైలు ప్రమాదాలు ఇవే ఇక అటువంటి పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉన్న నారింజ పండు ఒకటి. దీనిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన చర్మ సంరక్షణ చేసి, చర్మం ముడతలు రాకుండా కాపాడతాయి. ఏజింగ్ సమస్యలు లేకుండా చేస్తాయి. వృద్ధాప్యాన్ని మరియు అనేక వ్యాధులను నిరోధించే ఫ్రీ రాడికల్స్ తో ఇవి పోరాడతాయి. తెలంగాణ ప్రజలను దగా చేశారు.. ఇక మన శరీరంలో కొలాజిన్ ఉత్పత్తిని పెంచి, శరీరాన్ని ముడతలు లేకుండా చేసి, యవ్వనంగా వుంచటంలో పుచ్చకాయలు దోహదం చేస్తాయి. పుచ్చకాయలు శరీరాన్ని హైడ్రేట్ గా కూడా ఉంచుతాయి . ద్రాక్ష పళ్లలో యాంటీ ఏజింగ్



లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మ కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి దోహదం చేస్తాయి. బొప్పాయి ఆరోగ్యానికే కాదు చర్మానికి ఎంతో మేలు చేస్తుంది . చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది . చర్మ కణాలు డ్యామేజ్ కాకుండా బొప్పాయి కాపాడుతుంది. బొప్పాయి కూడా ఏజింగ్ లక్షణాలను బయటకు రాకుండా చేస్తుంది. కివీ పండ్లు చర్మాన్ని మృదువుగా మెరుస్తూ ఉండేలా చేస్తాయి. కోరమాండల్ రైలు ప్రమాదంపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ విచారం: హెల్ప్‌లైన్ నెంబర్లు కివీ పండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు విటమిన్ సి మరియు విటమిన్ ఈ చర్మ సౌందర్యాన్ని పెంచడానికి పనిచేస్తాయి. అవకాడోలో విటమిన్లు ఆరోగ్యకరమైన కొవ్వుల తో పాటు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా, చర్మం కూడా ఆరోగ్యంగా మారుతుందియాంటీఏజింగ్ బెనిఫిట్స్ ఇందులో ఉంటాయి.

# రెటినాల్ ఎంత మేలు?

చర్మ సంరక్షణలో రెటినాల్ ప్రాధాన్యం గురించి చాలా చెబుతుంటారు. అలాంటి క్రీమ్‌లు రాసుకోవచ్చా?

**ఓ పాఠకురాలు :** ప్రాథమికంగా ఇది విటమిన్-ఎలోని కొవ్వులో కరిగే పదార్థాల సమూహానికి చెందింది. కణాల పునరుద్ధరణలో ఉపయోగపడుతుంది. చర్మ సౌందర్యాన్ని రెట్టింపుచేసే సామర్థ్యం ఉంది. ఒంటికి నిగారింపునిచ్చి, అసలు వయసు కనబడకుండా చేస్తుంది. ముడతలు, మచ్చలు మొదలైన వాటిని వేగవంతంగా దూరం చేస్తుంది. క్రీమ్, సీరమ్ రూపంలో రెటినాల్ లభిస్తుంది. రోజు విడిచి రోజు కానీ, మూడురోజులకు ఒకసారి కానీ వాడొచ్చు. కాకపోతే కొందరికి రెటినాల్ పడదు. అలాంటివారు దూరంగా ఉండటమే మంచిది. పూసుకోగానే.. చర్మం కందిపోవడం, ఎర్రబారడం, నల్లబడిపోవడం, ఊడిపోవడం, దురద తదితర దుష్ప్రభావాలు కనిపిస్తాయి. వాడేముందు నిపుణులను సంప్రదించడం మంచిది. గర్భిణులు దూరంగా ఉండటం క్షేమం. మరీ ఎక్కువ కాలం వాడటం కూడా మంచిది కాదని అధ్యయనాలు చెబుతున్నాయి.

